చట్టం సాహితీ లోకం 95814 19999

## మేడే ( ఏవి ఆనాటి సంబరాలు)



మేడే కార్మికుల పండుగ రోజు
ప్రపంచ కార్మికులు
ఎనిమిది గంటల పని
సాధించిన దినం
కార్మికుల కష్టజీవుల
కష్టాలు ప్రపంచ వ్యాప్తంగా ఒక్కటేనని
పోరాటాలు ఉద్యమాల ద్వారా తమ హక్కులను సాధించుకున్న పండుగ
కార్మికుల కృషికి గుర్తింపు పొందిన సంబరం
కార్మికులు మేడే నాడు జరుపుకునే ఉత్సవం
ఫ్యాక్టరీలు చౌరస్తాలు
కార్మిక సంఘాల కార్యాలయాలు కార్మికుల వాడలు ఎర్రని జెండాలతో రెపరెపలాడే సందర్భం
1926 లో తమ కృషి కి గుర్తింపు లభించిన సంబరం
ప్రపంచం కుగ్రామం
కంప్యూటర్ ఇంటర్నెట్ గ్లోబలైజేషన్ లో ఫ్యాక్టరీల మూత
విదేశీ వస్తువుల మోత
స్వదేశీ వస్తువులు కొనడానికి చూపుతున్నారు రోత
కార్మికుల సంఖ్యలో కోత
మేడే వేడుకలు గత స్మృతుల ఆనవాళ్లు
మేడే సంబరాలు ఏవి ?
ఫ్యాక్టరీల ముందు చౌరస్తా లలో ఎర్రజెండా రెపరెపలు
కార్మికుల పాటల జాడ లేదు
ఉద్యమాలే శరణ్యం లేకుంటే అరణ్యం అని పోరాట పటిమ
ఉద్యమ స్ఫూర్తి కనుమరుగు
వాట్సాప్ గూగుల్ లలో మేడే వేడుకల
శుభాకాంక్షలు అభినందనలు

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,
సైదాబాద్, హైదరాబాద్

చట్టం సాహితీ లోకం 95814 19999

## శ్రమైక జీవన సౌందర్యం




అణగారిన కార్మికులం
వడి దుడుకుల జీవితం
మేడే మా పండుగదినం
ఎగురెసే ఎర్రని పతాకం!

ఏటేటా ఎగురుతున్న
ఎర్రజెండా వారసులం
ఎదుగుబొదుగు ఎరుగని
అణచివేత కార్మికులం!

శ్రమశక్తిని పెట్టుబడిగా
కష్టపడి పనిచేసేవాళ్ళం
ఎండవాన ఎరుగకుండా
ఎరుపెక్కిన శ్రామికులం!

కులమతాలు అన్నోదిలి
కలిసికట్టుగా ఉంటున్నాం
కష్టానికి తల వంచక
ఇష్టపడుతు పనిచేస్తాం!

మనసున్న మానవులం
మార్గానికి వెలుతురులం
చీకటిని పారాదోలుతు
చిరుదివ్వెలై వెలుగుతం!

ఆర్థిక ప్రగతి అందిస్తూ
హారతులై వెలుగుతాం
సమసమాజ నిర్మాణం
సాధించుటే మాధ్యేయం!

మేడే నేడే మేడే
కార్మిక ఐక్యత వర్ధిల్లాలి!

డా:ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు, ఖమ్మం జిల్లా

చట్టం సాహితీ లోకం 95814 19999




## మేడే...శ్రామికుల దినోత్సవం..!

కార్మిక కర్షక శ్రామికులందరు
సంఘటిత అసంఘటిత కార్మికులందరు
సాఫ్ట్వేర్ ఉద్యోగులందరు
గుర్తింపు ఉండి పొరాడేవారు
గుర్తింపు లేక వెంట నడిచేవారు
ఎవరైనా
ఏ రంగమయినా
ఏ ప్రదేశమయినా
పనిని నమ్ముకొని కష్టపడుతూ
చెమట చుక్కని చిందిస్తూ
సమాజానికి సేవ చేసే శ్రామికులందరు
శ్రమ జీవులే
పోరాట వీరులే.
దోపిడీ ఎక్కడ జరిగినా
దౌర్జన్య యాజమాన్యం ఎక్కడ ఉన్నా
హక్కులు ఎక్కడ నశించినా
అధిపత్యంతో అనగదొక్కాలని చూసినా
మేడే స్ఫూర్తితో
ఐక్యత శక్తితో జరగాలి పోరాటం
పొందాలి న్యాయం.
మేధస్సు వికశించుటలో
నశించాలి బానిసత్వం
పెంపొందాలి పోరాటతత్వం.

డా.యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు,
భద్రాద్రి కొత్తగూడెం



చట్టం సాహితీ లోకం 95814 19999

## కార్మికుల దినోత్సవం




కాయా కష్టం శ్రమ
పోటీ ప్రపంచంలో
కూటి కోసం కోటి విద్య లు
కూలీ నాలీ తట్టా బుట్టా
బరువయిన బతుకు తెరువు
కార్మిక కర్షక జనం
ఎరుపెక్కే చెమట
దిన దినము హమాలీలు
రోటీ కోసం పని చేస్తున్న
కడుపు కాల్చుకొని
పొట్ట నింపుకునెందుకు
పగలనక రాత్రనక పని చేసే రు ప్రజల కోసం
బరువు భాధలు గాయాల తో పని చేసే కార్మికులందరికీ వారి సంతోషం కోసం ఓ సెలవు
దినం మే డే ...

డి చాంద్ బాషా రచయిత

చట్టం సాహితీ లోకం 95814 19999

## సమాజానికి ప్రేరణ మహాకవి శ్రీ శ్రీ




ఛందోబద్ధం కానక్కరలేదు కవిత్వం
ప్రజల హృదయ స్పందన కలిగించేదే అసలయిన కవిత్వమని
కుక్కపిల్ల, అగ్గిపుల్ల, సబ్బుబిళ్ళ కాదేది కవితకనర్హం అని
పదండి ముందుకు పదండి త్రోసుకు పోదాం పోదాం పై పైకని
ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణమని
ఎముకలు కుళ్ళిన వయస్సు మళ్ళిన యువకుల్లారా చావండని
యువతకు ప్రేరణనిచ్చిన విప్లవకవి శ్రీ శ్రీ.

అగాథమగు జలనిధిలోన
ఆణిముత్యమున్నటులే
శోకాన మరుగున దాగి
సుఖమున్నటులే అని
జీవిత సారాన్ని సినీగీతాలలో వివరించిన
ప్రజాకవి శ్రీ శ్రీ.

తెలుగువీరలేవరా దీక్షాబూని సాగరా
దేశమాత స్వేచ్ఛకోరి తిరుగుబాటు చేయరా అని
అల్లూరి సీతారామరాజు సినిమాలో దేశభక్తి గీతం
నేటికి న భూతో న భవిష్యతి
మనసున మనసై బ్రతుకున బ్రతుకై తోడొకరుండిన అదే భాగ్యమన్న శ్రీ శ్రీ
బ్రతుకు సారాన్ని తెలియచేసిన ప్రజాకవి.


శ్రామిక అణగారిన వర్గాలకు యువతకు
తన రచనల ద్వారా ప్రేరణనిచ్చి
ఈ శతాబ్దపు మహాకవిని నేనే అని
నిర్భయంగా ప్రకటించుకున్న
విప్లవకవి శ్రీరంగం శ్రీనివాసరావు గారు
మీకివే నే నందిస్తున్న అక్షర కుసుమాలు... !!

కవిమిత్ర, సాహిత్యరత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్
(పుష్యమి)
విశాఖపట్నం.



చట్టం సాహితీ లోకం 95814 19999

## అంతయు.. నీవే..నీవే



**( ప్రణయ గీతం)**

పల్లవి :- ఇల లోను
కల లోను
ఇహము లోను
పరము లోను.... నీవే..నీవే

చరణం :- ఎద లోనూ..నీవే
సొద లోనూ..నీవే
స్పృహ లోను..నీవే
చింత లోను ..నీవే
నీవే..నీవే

చరణం:- కనుల లోన నీవే
గుండె గది లోన
వీనుల లోను
విను వీధి లోను నీవే...నీవే
నీవే

చరణం:- ఆశ లోను.నీవే
శ్వాస లోను ..నీవే
వేధన లోను నీవే
శోధన లోను నీవే.....నీవే
నీవే

చరణం :-జననం నీవే
జతగా నీవే
వలపువు నీవే
వగపువు నీవే... నీవే
నీవే

చరణం :- కరుణవు నీవే
మరణము నీవే
జన్మ నీవే..
పునర్జన్మవు నీవే...నీవే..నీవే.

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

చట్టం సాహితీ లోకం 95814 19999

## పద కవితా పితామహుడు అన్నమాచార్యుడు

తెలుగు సాహితీ చరిత్రలో
ప్రథమ వాగ్దేయకారుడు తాళ్లపాక అన్నమాచార్యులు/
త్యాగయ్య క్షేత్రయ్య రామదాసు వంటి సంకీర్తనచార్యులకు మార్గదర్శకుడు/
భక్తి సాహిత్యం సంగీతం శృంగారం తో నిండిన అన్నమయ్య పాటలు
పదాలు పద్యాలు
తెలుగు సాంస్కృతిక కు ప్రతిరూపాలు జన హృదయ దీపాలు/
ఆధ్యాత్మిక పదాలు శృంగార గీతాలు తుమ్మెద పదాలు
గొబ్బెల్ల పాటలు శతకాలు
అన్నమయ్య రచించిన 32 వేల ఆశు కవిత రూపాలు ప్రజల నాలుకల మీద నేటికి నానుతూనే ఉన్నాయంటే అన్నమయ్య రచన శక్తికి నిదర్శనం/
శృంగార మంజరి కావ్యం రచించి అందించాడు/
అన్నమయ్య తెలుగులోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం
సంస్కృత పదభుయిష్టం/
పద కవితా పితామహుడు పంచమాగమ సార్వభౌముడు
ద్రవిడ ఆగమ సార్వభౌముడు
అనే ఆయన
బిరుదులు ఆయన కీర్తికి శిఖరాలు/
కన్నడ వాగ్గేయకారుడు
పురందరదాసు అన్నమయ్యను ఏడుకొండలస్వామి అవతారంగా ప్రశంసించాడు/
అన్నమయ్య మనుమడు తాళ్లపాక చిన్నన్న రచించిన "అన్నమయ్య చరితం " కావ్యం ద్వారా
అపర సంగీత సరస్వతి అన్నమయ్య గురించి అనేక విషయాలు తెలుస్తున్నాయి/
చందమామరావే జాబిల్లి రావే అనే పాటతో తల్లులు
తమ పిల్లలకు గోరుముద్దలు తినిపిస్తు పాడే కీర్తన అన్నమయ్యదే/
అదివో అల్లదివో
జో అచ్యుతానంద జో జో ముకుందా
బ్రహ్మమొక్కటే పరబ్రహ్మ మొక్కటే
బ్రహ్మకడిగిన పాదము
కొండలలో నెలకొన్న
కోనేటి రాయుడు అని
తిరుమలేశుని పై అనేకవేల సంకీర్తనలు వ్రాసిన అన్నమయ్య
సర్వదారి సంవత్సరంవైశాఖ శుద్ధ పౌర్ణమి పర్వదినాన 1408 మే 9న తాళ్ళపాక గ్రామంలో
లక్కమాంబ,నారాయణసూరి దంపతులకు జన్మించి
అలివేలుమంగమ్మ స్వప్న ఆదేశానుసారం
"శ్రీ వేంకటేశ్వరశతకం" ను
రచించిన దైవసంభూతుడు.
జీవితాంతం అలివేలుమంగమ్మ, శ్రీనివాసుల కీర్తనాలకే అంకితంచేసి
95వ ఏంటి ఫిబ్రవరి 23వ తేదీన ఫాల్గుణ బహుళ ద్వాదశినాడు
శ్రీ హరిలో ఐక్యమైన పుణ్యశీలి.

(9.5.2026తొలి తెలుగు వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమయ్య జయంతి సందర్భంగా రచించిన కవిత)



నడక కవి, అక్షర ప్రవీణ
నల్లా నరసింహా మూర్తి
సీనియర్ తెలుగు లెక్చరర్
శ్రీ శ్రీ కళావేదిక జిల్లాఅధ్యక్షులు
కురసాల వారి వీధి
అమలాపురం ...533201
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
9247577501

చట్టం సాహితీ లోకం 95814 19999

## బానిస బతుకులు



శ్రమజీవి ఊడిగం చేయడమే
బానిస బతుకుకు చిరునామానా?
నాగలి పట్టిన చేతులను చూసి
'కూలీవాడు' అని ఈసడిస్తారు.
వ్యవసాయ కూలీలను కులం కుళ్ళు కళ్ళతో
కనులెర్రజేసి కాసులకే ఎగనామం పెడతారు.
రెక్కల కష్టాన్ని దోచుకోవడం
వారి తరతరాల నైజం.

గుడి గడప తొక్కనివ్వరు,
కాటికైనా దారివ్వరు.

పదవి దక్కితే, నాయకుడు కాదు -
పావునే చేస్తారు!
జెండా మోసే ఆకతాయిని చేశారు.
యువత కళ్లలో భవితపై ఆశలు మెరిస్తే
వ్యసనాల ఊబిలో తోసేశారు.
నిరుద్యోగపు ఎడారిలో వదిలేసి
భజనల మత్తులో ముంచేశారు.
పుస్తకం పట్టాల్సిన చేతులతో
'జిందాబాద్' అనిపించారు.
పాద దాసులుగా మార్చి,
ఫ్లెక్సీలు కట్టే బ్యాచ్ చేశారు.
సాయంత్రం చౌక లిక్కర్ పార్టీలో
బతుకులు బలి చేశారు.

నిన్ను నమ్ముకున్న వారికి
నువ్వెందుకు కొరకరాని కొయ్యవయ్యావు?

నువ్వు నమ్ముకున్నవాడేమో
నిన్ను ఎందుకు పనికిరాని దద్దమ్మ చేశాడు?
రాజకీయం నీ బతుకుకు చేటు,
బానిసగా మార్చే ఉచ్చు.
ఎదగనివ్వరు కానీ,
మరమనిషిలా వాడుకుంటారు,
సుడిగుండాలలో నెట్టేస్తారు.

ఇదంతా యాదృచ్ఛికం కాదు సోదరా,
చైతన్యపు లోటు ఫలితం.
నీ భవితను యాచించే పథకాల
సంచిలో బంధించారు.
హక్కుల పోరాటం మరచి
నాయకుల మెప్పు కోసం ఎగబడ్డావు.

చదువే నీ ఆయుధం, ఐక్యతే నీ బలం.
ఊడిగం కాదు, ఉద్యమం నేర్చుకో!
దాస్యం తెంచే బంగారు బాట వేసుకో!
దళారీతనం వదిలి, సమైక్యవాదం వినిపించు!
ఇతరుల భజనలు మాని, నీ భవితను నువ్వే నిర్మించుకో!

వేల ఏళ్ల గాయానికి మందు కాదు,
శస్త్రచికిత్స నీ చేతిలోని ఓటే.
అదే నీ దశను, దిశను నిర్దేశించేది.
కాలానికి అనుగుణంగా అందరూ మారుతున్నారు,
మారనిది నీవు ఒక్కడివే.
అందుకే నీ బతుకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే.

రచన: ఆనగల్లు మునిరత్నం
వ్యవస్థాపకులు,
శాక్యముని ఫౌండేషన్
9963288544

